శాస్త్రుల్లు:—(కఠినంగా) అనవసరప్రసంగం చేయకు; పంతులు గారికి ఆగ్రహం రాగలదు. హాయిగా రామా, కృష్ణా అనుకో. ఆర్తజనబాంధవుడే అన్నింటికీ వున్నాడు! పో!

(తెరమూసుకుపోతుంది)

తాత:— రామనామము తిండిపెట్టేసినా ?

కాసంతదయయు,

సాటివారికి గానరాయుంచినచో !

వన్నెగర్వాలు యింత జేయుదురా

పరమాత్మయెదలో

శివరాసులు ఒక్కటేగదరా !

కలిగినందుకు దానశీలుడవై

దీన పోషల

ఇల వేల్పువై ధన్యతెందుమురా !

(వీధి తెర రెండవసగం—రెండవవైపు తొలగుతుంది. అక్కడ ఒక నుక్కి మంచంమీద ఒక స్త్రీ పడుకొనివున్నది, పేగులచ్చి. ఆయాసంతో బాధపడుతున్నది. ప్రక్కనే పుల్లడు కూర్చుని యింతయో నీళ్ళు దాని నోటిలో పోస్తున్నాడు.)

తాత:—సాటివాడ్ని. కూటికిలేక చమటించి పోతున్నా !

పుల్లడు:—(మెల్లిగా) ఇంతప్రపంచకంలో నాగుడిసే దొరికిందా, తాతా ?

లక్ష్మి:—చూచారూ శాస్త్రులుగారూ! మనయిల్లులోని పని వాళ్ళందరిలోకి వీడంటే నాకెంతో విశ్వాసం. పాపం! వీడిది పెద్ద కుటుంబం. ఏరే! పుల్లిగా! పెద్దవాడా, శాస్త్రులు గారికి నీ విషయం చెప్పుకో. వాడి సొకమంటే పాషాణం కూడా కరిగిపోతుందండి.

పుల్లడు:—మా యింటిల్లిపాదీ అందరికీ ఏదోరోగ మేనండి. అయ్యగారి యిల్లులో పని సేస్తుండానండి. అదు తెల్సుకొంటె నాలాంటోళ్ళని లచ్చలున్న కాపాడగలరండి. నే నొంటిగాణ్ని పనిసేస్తే వచ్చేకూలిడబ్బుతో మాకు గడవడంలేదండి. పెద్దోడుయుద్ధాని కెళ్ళి, ఆడ కాలిరగ్గొట్టుకోని కొంపకుసేరినాడండి. సిన్నోడు సెన్నాపట్టణంలో రిష్కా బండిలాగుతుండేవాడండి. సిపాయిలోళ్ళ లారీకిందపడి ఆడ సెల్లినాడండి. బుడ్డోడికి నోరులేదు — మూగోడండి. (తెర లోపలికి చూస్తూ, రమ్మని సౌంజ్ఞ చేస్తాడు. పుల్లడిమూగ కొడుకు బుడ్డోడు వచ్చి అందరిను టాలు చూస్తూ నిలుచుంటాడు.) ఇంకి దానికేమో సరింగా తిండిలేక. రోగుపుల్ల యిందండి. అప్పైన వారంరోజులనాడు నెలలునిండకుండా నే నొప్పులొచ్చి, కడుపుపోయి, మంచమెక్కింది బాబూ కాగాపోగా పిల్లనాగిమ్మ్రతం నిజంగా తిరుగుతుంటది.

శాస్త్రులు:—అయ్యో! పాపం! నీ అవస్థ వింటే గుండె పగిలిపోతున్నది ... ... ... నీకు సహాయంలో శని .పున్నాడన్నమాట.

పుల్లడు:—అదేందో, మీకే తెలియాలి దొరా!

లక్ష్మి :—ఇవాళటినుంచి నేను మీతో మాట్లాడుతున్న విషయమూ వీటికి సంబంధించినదే.

శాస్త్రి :—చిత్రం చిత్రం ... చూడు పుల్లయ్యా! పిల్లదానికి నాగికి పెళ్ళిచేశావా?

పుల్లయ్య :—[illegible]! అదొకటి నా నెత్తిమీద వుంచాడు.

శాస్త్రి :—పిల్లదాని పెళ్ళితోనే నీకు మంచిరోజులొస్తవి.

పుల్లయ్య :—[illegible] మంచిరోజులా! నేను [illegible] పెళ్ళిచూచి [illegible]. ఇప్పుడే లేకపాయె. ఉన్నాకూడా [illegible].

(బుజ్జోడు 'తాతా' అని సంజ్ఞ చేస్తూ, పుల్లయ్య చేయి పట్టుకలాగుతూ ఊఁ, ఊఁ అంటాడు)

పుల్లయ్య :—ఎల్దాం ఉండరా!

లక్ష్మి :—[illegible] గుందిరా!

పుల్లయ్య :—ఏం చెప్పేదమ్మా! నిన్నమొన్నటి కాలంనుంచి కన్ను తెరవనే లేదండి. ఇవ్వాళే కన్ను తెరిచింది గానీండి, (దుఃఖంతో) నన్ను చూసి '[illegible]' అంటుందండి.

లక్ష్మి :—సరే. వెళ్ళొస్తు. మంగళాచారిగారిని నేను రమ్మన్నానని చెప్పి, పిల్చుకురా!

(పుల్లయ్య మెల్లిగా బుజ్జోడ్ని చేయిపట్టుకొని వెళ్ళిపోతాడు)

శాస్త్రులు :—చిత్తం, చిత్తం, ... ...

లక్ష్మి :—ఇష్టమైతే, రాత్రికి రండి.

శాస్త్రులు :—బండీ తమరే సప్లయిచేయించాలి.

లక్ష్మి :—రెట్టింపు బాడిగ ఇవ్వాల్సివస్తుంది ... ...

శాస్త్రులు :—చిత్తం, చిత్తం. మరి శెలవుతీసుకుంటానండి...

(శాస్త్రులు వెళుతూవుండగా అతని వంక కేమారాస్తూ వెంకయ్య ప్రవేశిస్తాడు)

లక్ష్మి:—(ఆశ్చర్యంగా) ఇదేమిట్నయ్యా! దారితప్పివచ్చినట్లున్నావ్?

వెంకయ్య:—నేను దారితప్పితే రాకనేపోదును; నువ్వు దారి తప్పుతున్నావని విని, హెచ్చరిద్దామని వచ్చాను. — — — ఈయనెవరు?

లక్ష్మి:—వారినెరుగవ్? శాస్త్రులుగారు. పేరుమోగినకవి. ప్రసిద్ధ జ్యోతిష్కుడు.

వెంకయ్య:—ఏమో! నేనువినలేదు. ఆశ్రితుడా? — — ఊఁ —

లక్ష్మి:—ఏదో మనను నమ్ముకున్నవాడు.

వెంకయ్య:—నీమిల్లులోని పనివారు మాత్రం నిన్ను నమ్ముకున్నవారు కారా?

లక్ష్మి:—ఈయన పండితుడు.

వెంకయ్య:—వారు అమాయకులు; చెమటోడ్చేవారు!

లక్ష్మి :—ఇవాళ చాల వింతగ వున్నయ్ నీ మాటలు?

వెంకయ్య:—నువ్వన్నమాటలన్నింటినీ వాడు పడ్డాడుగదా! అన్నమాట ఒకటి తమ్ముగ పడితే తప్పా?

లక్ష్మి:—కిలాటివాళ్ళే మూర్ఖులకు ఉరిబోసేది. (చరచరా లోపలికి వెళతాడు)

(పెద్దోడు ఒకసారి నిట్టూర్చి, పోబోతుంటే, వెంకయ్య ఆగవలసిందని సౌంజ్ఞ చేస్తాడు)

వెంకయ్య:—మంచి సాహసంగలవాడవే:

పె:—కాదు బాబూ! అన్నింటికీ తెగించినోణ్ణి.

వెంకయ్య:—అంత కష్టంలో ఉన్నావా?

పె:—ప్రపంచకంలో మా చుట్టు ముళ్ళే కష్టమేగా బాబూ! అసలే ఎప్పుడూ ఒకపూటతిండే గాని, రెండోపూట గంజె రకం కానికిలోను యుద్ధ బుద్ధి అంతా ఉపయోగమయమైంది. ఎందుకొచ్చిందో తెలియదుగాని కాటకం వచ్చిపడింది. నన్ను అయ్యోలకు దిగులులేదు లేని మా మీదే దాని దాడి కూడా! ఈ సరసయ్యగారు ఎంత ధాన్యం దాచాడో లెక్క ఆయనకే తెలియాల! యముళ్ళు యిక్కడే వుండారు బాబూ!

వెంకయ్య:—నువ్వు శాస్త్ర ప్రపంచం చూచి వచ్చినవాడివి. ఇంతగా ఆవేశపడతావేం? నీ వాదం నిజమైనప్పుడు ఆవేశం హానికరం. ఆవేశానికి అదనువున్నది నాయనా!

సాగిందోయీ, పవిత్ర హోమం!
స్వార్థపరుల మారణ హోమం!
కష్టజీవుల నెత్తుటి కాల్వలె
కాలభైరవుని నైవేద్యంగా!
నమ్మి, చచ్చిన పేదల ఉసురే
నరకలోకాన్ని శపించిందీ!
ఇంతకాలంమూ నెత్తురు తాగిన
ప్రేతజీవులకు శాంతేలేదు. ॥౪౮॥

(చివర చరణానికి ముందే పెద్దోడు రెండవవైపునుంచి వచ్చినిల్చుని వింటుంటాడు. తాతను చూచి, పాటవిని, ఆశ్చర్యపడి, నిశ్చేష్టుడై పోతాడు. పాట కాగానే ఆనందంతో పొంగి పోతూ)—

పెద్దోడు:—తాతా! ఏంటిది? ఎక్కడిదీపాట? ఏంటీపాట?

తాత:—(తెప్పరిల్లి) పాడుతున్నానా! నేను పాడుతున్నానా?
కాదు — కడుపుమంట — అగ్నిపర్వతం బద్దలైంది — పాడుతు
న్నానో! వాగుతున్నానో! నన్నడక్కు! అడ్డం రాకు!
నాదోవలోనుంచి తప్పుకో —

పెద్దోడు:—ఏంటీపాట? వింటే జైల్లో వేస్తారు! చంపేస్తారు!

తాత:—(విరక్తిగా నవ్వి) జైల్లోవేస్తే తిండిదొరుకుతుంది!
చంపేస్తే, నరకబాధ తప్పుతుంది! పాడతాను! పాడుతూనే
చస్తాను—లేవు! అడ్డంలేవు!

శాస్త్రుల్లు:—ఎవరది ?

పెద్దోడు:—పుల్లడి కొడుకు పెద్దోడ్నండి.

శాస్త్రుల్లు:—రామ! రామ! ఇవాళ ప్రక్కనుంచిలేచి ఎవరి మొహము జూచివుంటినోకాని, ఎక్కడకువెళ్లినా దమ్మిడీ చేయనివాళ్లే కనబడుతున్నారు. తత్రాపి, నువ్వు మాలవాడివి కూడాకనూ ?

పెద్దోడు:—అనే అంటున్నారండి.

శాస్త్రుల్లు:—నీవైఖరి చూస్తేగా పోల్చడేటట్లున్నావు. నీగొడవ నాకెందుకుగాని,—అయితే. యుద్ధానికి వెళ్ళొచ్చిన వాడివి నువ్వేనా ?

పెద్దోడు:—ఔనండి.

శాస్త్రుల్లు:—ఆ! యత్ కించిత్ అనుమానం వాస్తవమే అయింది.

పెద్దోడు:—మీరంటున్నదేంటో తెలియడంలేదండి.

శాస్త్రుల్లు:—ప్రాగ్జన్మ సంస్కారం లేకపోవడమే హేతువు.

పెద్దోడు:—అవసలు తెలియడం లేదండి.

శాస్త్రుల్లు:—నేను బడిపంతుల్నిగాను, తెలియజెప్పడానికి. దారిద్ర్యం లేవు ... ... అన్నట్లు మీయింటిలో ఎవరికో జబ్బుగామా ?

పెద్దోడు:—అందరికీ తిండిలేక రోగాలండి! మా అమ్మ సావుబతుకులమీదుందండి.

గాంచుకేకదా అని, మేము! కష్టం చూడలేనివిషయాలు నీవు చూచినట్లు మాట్లాడతావేం? అదివేకే

పై:—ఆమాటేంటో తెలియడంలేదు గానితిడతన్నట్టుండారు!

శాస్త్రుర్లు:—కాదు కాదు. భూషిస్తున్నాను... నిన్ను జూస్తే నాకు నవ్వొస్తుంది నిన్నమొన్నటివాకా చీకడ్డపెట్టుకొని గొడ్లు తోలుతున్నవాడివి, ఏదో పట్నంలోకవాలు లాగివచ్చిన మాత్రాన, పెద్దమాటలు మాట్లాడుతున్నావ్! చిత్రం! దొంగవెధవలు! పొద్దు గుంకిన దగ్గిరనుంచీ దొంగతనాలేగా?

పై:—మేం దొంగలమాండీ? కాదండి మీరే మమ్మల్ని దొంగల్ని సేసారు. కడుపుకక్కుర్తి ఎంత్తైనా సేయిస్తుందండోరా! కడుపునిండా తిండి, వొంటినిండా గుడ్డ వుంటే దొంగతనాలు సేయడం మాకేం గహచారం!

శాస్త్రుర్లు:—వద్దు ఒళ్ళొక్క కాలుతుంటేనే పనిచేస్తుంది గాని, కడుపునిండితే నడుంవాలుస్తుంది... సరేగాని, అసలు విషయం మరచిపోయాను. నీపెళ్లిపేరు నాగికామా?

పై:—అవునండి.

శాస్త్రుర్లు:—లక్ష్మీనరసయ్యగారి నెరుగుదువా? ఆ మిల్లుల యజమాని. వాకష్టాలన్నీవిని నా మనసు కరిగిపోయింది. నువ్వు అనిటివాడివి. యింట్లో మీయయ్యతప్ప

పుల్లడు:—ఏం? మింగుడు పడడమూలా?

లచ్చి:—బయమెందుకు మామా? …… యిట్లాకూకో…

(మంచంమీద కూర్చుంటాడు. లచ్చి లేవబోతుంది.)

పుల్లడు:—పడుకో! లేవొద్దు! కళ్ళు తిరగతయ్!

లచ్చి:—ఇయ్యాళ ఉశారుగావుండాది. (లేవబోతుంది. పుల్లడు లేవదీస్తాడు. పుల్లడిని పట్టుకొని అతడిరొమ్ముమీద తలెట్టుకొని జారగిలబడుతుంది లచ్చి) ఏదన్నా–పురాండంలో… కతొస్సె…

పుల్లడు:—నీ నా బతుకే ఒకపురాండం… ఇంకేంకతలు…

లచ్చి:—యెన్నెల… బాగుండాది…

పుల్లడు:—మునక సెట్లో సీకటే!

లచ్చి:—మావా! .. నేను వచ్చేరోజొచ్చింది… నాగికి ఏడన యినా మానాన్ని చూసి ఉంచెట్టావ్?

పుల్లడు:—ఆ!

లచ్చి:—పిల్లోడొచ్చాడా?

పుల్లడు:—వత్తాడు నాగిని తీసుకొత్తాడు…

లచ్చి:—సలిగా వుండాది…

పుల్లడు:—వొళ్ళంతా మండిపోతంది, సలేందే?

లచ్చి:—వొళ్లంతా… నొప్పులు… ఇగ్గోసతోంది.

పుల్లడు:—(వెల్లికిలా వొళ్ళు పడతాడు)

లచ్చి:—(బాగా దగ్గు వొచ్చి విపరీతంగా ఎగిరిపడుతూ దగ్గుతుంది. పుల్లడు గాభరా పడతాడు)

అబ్బా... నీలుమామా__

పుల్లడు:—(ముంతలో నీళ్ళు మిగిలినా దానినోట్లో పోస్తాడు.) (ఇంతలో బుడ్డోడు కదులుతాడు... పుల్లడు లచ్చి పక్కలో బెట్టి) బుడ్డోడున్నాడు... (వాడి దగ్గరకు వెళ్తాడు. బుడ్డోడు మంచినీళ్ళు కావాలని సౌంజ్ఞ చేస్తాడు. పుల్లడు కుండ దగ్గర ముంతనెట్టి వాడినోట్లో కాసిని నీళ్లు పోస్తాడు. ఇంతలో తాత కదులుతాడు. కాసిని నీళ్ళు తాత నోట్లో కూడా పోస్తుంటాడు. లచ్చికి దగ్గు ప్రారంభమవుతుంది. పుల్లడు పరిగెత్తుకొని దగ్గరకొస్తాడు...)

లచ్చి:—(తెప్పరిల్లి నీళ్ళు కావాలని సంజ్ఞ చేస్తుంది. పుల్లడు మళ్ళీ తాతవున్న దగ్గరకెళ్ళి ముంతతీసుకొస్తుంటాడు... లచ్చి 'ఓ' అని ఆక్రందనం చేస్తుంది... పుల్లడు కంగారుపడి, ముంత జారవిడుస్తాడు అది పగిలిపోతుంది. పరిగెత్తుకొని లచ్చిదగ్గరకొస్తాడు—) నీలుమామా! (సంజ్ఞ చేస్తుంది — పుల్లడు ముంతదగ్గరకు పోతాడు. [illegible] చూస్తాడు. అటుఇటూ చూస్తాడు — [illegible] — ఏమీతోచక — పరిగెత్తుతూ వెళ్ళిపోతాడు...) ఓ... (విపరీతంగా దగ్గుతుంది) ఓ... (ఇంకా దగ్గుతుంది... బుడ్డోడు కదులుతాడు తలెత్తిచూస్తాడు — అమ్మకోసం

ఎందుకు కలుగుతుంది? జాలి అనే పదార్థం ప్రపంచంలో వుంటే నా బతుకిట్లా ఎందుకు బాధలవుతుంది? నేనునీతో సరసంగా మాట్లాడలేదని యింతభయపడ్డావ్! నేను నీ భార్యనుకాదు, సంసారాడ్డానికి! నాశరీరంమీద నీకు తాత్కాలికంగా అధికారంవస్తుంది! అంతే. నా ఉసురుమాత్రం మీస్వార్థజాతిని దావానలమై కాల్చుకుతింటుంది.

లక్ష్మ:— వెళ్ళిపో! పిశాచీ! (కేకవేస్తాడు)

జీవచ్ఛవం:—(బిగ్గరగానవ్వుతుంటుంది వెంకయ్యావస్తాడు)

వెంకయ్య:—ఏమిటిది? ఎవరిది, తమ్ముడూ?

లక్ష్మ:—ఎవరో పిచ్చిది!

జీవచ్ఛవం:—(బిగ్గిరిగానవ్వుతూ) నేనా పిచ్చిదాన్ని! అయ్యో! పిచ్చితండ్రీ! నాస్థితిలో నీవుంటే నీకు ఇంకా వెర్రులెత్తేది! తినడానికిలేక రెండేళ్ళపసికందును రెండురూపాయలకమ్ముకుంటే, నీకు నాస్థితి తెలుస్తుంది! నాలుగేండ్ల పసిపిల్లను తల్లి తండ్రులు తమకడుపు కక్కుర్తికొద్దీ వ్యభిచార గృహానికి అమ్మివేయడం, నాలుగు రూపాయల కాశించి అమ్మివేయడం, అందులోబాధ, నీకేం తెలుస్తుంది? ఆకలి మంటలు దావానలంలాగా నిలువంతా దహించేస్తుంటే భర్తలు భార్యల నమ్మారు! తల్లి తండ్రులు పిల్లల నమ్మారు! అన్నలు చెల్లెళ్ళనమ్మారు! మోటారుకార్లలో తిరుగుతూ, విలాస వినోదాలకు డబ్బువెచ్చించి, తామం

